ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 25.04.2026 సమయం: 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. నీతీ ఆయోగ్ మన దేశ విధాన వ్యవస్థకు మూల స్తంభంగా ఆవిర్భవించిందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ చెప్పారు.
2. పశ్చిమ బెంగాల్ శాసన సభ ఎన్నికల్లో రెండో విడత ప్రచారం ముమ్మరంగా సాగుతోంది.
3. ప్రధానమంత్రి నరేంద్రమోదీ నెలనెలా ఆకాశవాణి ద్వారా తన మనసులోని ఆలోచనలను దేశ ప్రజలతో పంచుకునే మన్ కీ బాత్ ప్రసంగం 133వ సంచిక రేపు ఉదయం 11 గంటలకు ప్రసారం అవుతుంది.
4. IPL క్రికెట్ లో రాజస్థాన్ రాయల్స్, సన్ రైజర్స్ హైదరాబాద్ మధ్య మ్యాచ్ ఇంకొద్ది సేపట్లో ఇండోర్ లో ప్రారంభమవుతుంది.

**NEW PM - NITI AAYOG**

ప్రభుత్వం నీతి ఆయోగ్‌ను పునర్వ్యవస్థీకరించింది. ఆర్థికవేత్త అశోక్ కుమార్ లాహిరిని ఆయోగ్ వైస్ చైర్‌పర్సన్‌గా నియమించింది. ఆయన ప్రస్తుత వైస్ చైర్మన్ సుమన్ కె బెరీ స్థానంలో బాధ్యతలు చేపట్టనున్నారు. లాహిరితో పాటు రాజీవ్ గౌబా, ప్రొఫెసర్ కె.వి. రాజు, ప్రొఫెసర్ గోబర్ధన్ దాస్, డాక్టర్ ఎం. శ్రీనివాస్ ప్రొఫెసర్ అభయ్ కరందీకర్‌లను నీతి ఆయోగ్ పూర్తికాల సభ్యులుగా ప్రభుత్వం నియమించింది. ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేడు సోషల్ మీడియాలో స్పందిస్తూ.. సహకార సమాఖ్య స్ఫూర్తిని పెంపొందించడంలో, సంస్కరణలను ముందుకు తీసుకెళ్లడంలో జీవన ప్రమాణాలను మెరుగుపరచడంలో నీతి ఆయోగ్ భారతదేశ విధాన రూపకల్పనలో ఒక కీలకమైన స్తంభంగా ఎదిగిందని పేర్కొన్నారు. వివిధ రంగాలలో ఆవిష్కరణలకు దీర్ఘకాలిక వ్యూహాత్మక ఆలోచనలకు నీతి ఆయోగ్ ఒక డైనమిక్ ప్లాట్‌ఫామ్‌గా ఉపయోగపడుతుందని ప్రధానమంత్రి నొక్కి చెప్పారు. నీతి ఆయోగ్ కొత్త వైస్ చైర్మన్‌గా నియమితులైన అశోక్ కుమార్ లాహిరి నేడు న్యూఢిల్లీలో ప్రధానమంత్రితో సమావేశమయ్యారు. ఈ భేటీలో మోదీ తన నియామకం పట్ల లాహిరికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఆర్థిక వ్యవస్థ ప్రజా విధానంలో లాహిరికి ఉన్న అపారమైన అనుభవం, భారతదేశ సంస్కరణల ప్రస్థానానికి 'వికసిత్ భారత్' వైపు సాగుతున్న ప్రయాణానికి ఎంతో బలాన్ని చేకూరుస్తుందని ప్రధానమంత్రి పేర్కొన్నారు.

NSD

**EVE. WB CAMPAIGNING:**

పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల రెండో దశ ప్రచారం తారాస్థాయికి చేరుకుంది. ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు అన్ని ప్రధాన పార్టీల నాయకులు రాష్ట్ర వ్యాప్తంగా పర్యటిస్తున్నారు. రోడ్ షోలు, ర్యాలీలు, ఉద్వేగభరితమైన ప్రసంగాలతో బెంగాల్ పోరు ముమ్మరమవ్వగా, బుధవారం ఓటు వేయడానికి ఓటర్లు సిద్ధమవుతున్నారు. తూర్పు బర్ధమాన్‌లోని జమాల్‌పూర్‌లో జరిగిన ర్యాలీలో సీనియర్ బిజెపి నాయకుడు అమిత్ షా మాట్లాడుతూ... తమ పార్టీ అధికారంలోకి వస్తే ఉమ్మడి పౌర స్మృతి ఏడవ వేతన సంఘాన్ని అమలు చేస్తామని హామీ ఇచ్చారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పిస్తామని హామీ ఇవ్వడంతో పాటు, మతువా సామాజిక వర్గానికి తమ పార్టీ మద్దతు ఉంటుందని పునరుద్ఘాటించారు. హుగ్లీలో జరిగిన బహిరంగ సభలో సీనియర్ పార్టీ నాయకుడు రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడుతూ... మహిళలకు 3 వేల రూపాయల ఆర్థిక సహాయం అందిస్తామని, ఖాళీగా ఉన్న ప్రభుత్వ పోస్టులను భర్తీ చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. తృణమూల్ కాంగ్రెస్ నినాదం "మా, మాతి, మానుష్" ను విమర్శిస్తూ, ప్రస్తుత ప్రభుత్వంలో వీరిలో ఎవరూ సురక్షితంగా లేరని ఆయన అన్నారు. సీనియర్ బిజెపి నేతలు జె.పి. నడ్డా, నితిన్ నబీన్, ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ బర్ధమాన్, ఉత్తర 24 పరగణాల వ్యాప్తంగా ర్యాలీలు నిర్వహించారు. భారత స్వాతంత్ర్య పోరాటంలో బెంగాల్ పాత్రను యోగి ఆదిత్యనాథ్ ఓటర్లకు గుర్తు చేస్తూ, ప్రతిపక్ష పార్టీల సిండికేట్ నుండి రాష్ట్రం త్వరలోనే విముక్తి పొందుతుందని ధీమా వ్యక్తం చేశారు. సీనియర్ తృణమూల్ కాంగ్రెస్ నాయకులు మమతా బెనర్జీ, అభిషేక్ బెనర్జీలు తాము చేసిన చట్టపరమైన పోరాటం వల్ల ఓటర్ల జాబితాలో 32 లక్షల పేర్లు పునరుద్ధరించబడ్డాయని హైలైట్ చేశారు. దీనివల్ల ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ప్రజలకు భరోసా ఇచ్చారు. అలాగే కేంద్ర ప్రభుత్వం అభివృద్ధి నిధులను నిలిపివేస్తోందని వారు ఆరోపించారు. శ్రీరాంపూర్‌లో ప్రచారం నిర్వహించిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ, తమ పార్టీ రాజ్యాంగం ఐక్యతకు కట్టుబడి ఉందని, అయితే బిజెపి ద్వేషం విభజన రాజకీయాలను అనుసరిస్తోందని విమర్శించారు.

NSD

**PM - MANN KI BAAT**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ రేపు ఉదయం 11 గంటలకు ఆకాశవాణిలో 'మన్ కీ బాత్' కార్యక్రమం ద్వారా దేశ విదేశాల్లోని ప్రజలతో తన ఆలోచనలను పంచుకోనున్నారు. నెలవారీ రేడియో కార్యక్రమాల్లో ఇది 133వ ఎపిసోడ్. ఈ కార్యక్రమం ఆకాశవాణి దూరదర్శన్ నెట్‌వర్క్ అంతటా, AIR న్యూస్ వెబ్‌సైట్ Newsonair మొబైల్ యాప్‌లో ప్రసారం చేయబడుతుంది. అలాగే AIR న్యూస్, DD న్యూస్, PMO సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ యూట్యూబ్ ఛానెల్‌లలో ప్రత్యక్ష ప్రసారం చేయబడుతుంది. హిందీ ప్రసారం ముగిసిన వెంటనే ఆకాశవాణి ఈ కార్యక్రమాన్ని ప్రాంతీయ భాషల్లో ప్రసారం చేస్తుంది.

NSD

**VAISHNAW - BULLET TRAIN PLANT**:

కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ ఈరోజు బెంగళూరులోని BEMLలో 'ఆదిత్య' పేరుతో ఆత్మనిర్భర్ హైస్పీడ్ బుల్లెట్ రైలు తయారీ ప్లాంట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆకాశవాణి దూరదర్శన్‌లతో ఆయన మాట్లాడుతూ, వచ్చే ఏడాది కల్లా మొదటి ప్రోటోటైప్ సిద్ధమవుతుందని, 2027 ద్వితీయార్థంలో ఉత్పత్తి ప్రారంభమవుతుందని వెల్లడించారు. రాబోయే కొద్ది నెలల్లోనే బెంగళూరు-మంగళూరు-మడ్గావ్ మధ్య వందే భారత్ రైలు సేవలు ప్రారంభమవుతాయని మంత్రి ప్రకటించారు. అలాగే, బెంగళూరు ముంబై మధ్య త్వరలో సూపర్ ఫాస్ట్ వందే భారత్ స్లీపర్ రైలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. బెంగళూరు సబర్బన్ రైలు ప్రాజెక్టు పురోగతిపై ఆయన హర్షం వ్యక్తం చేస్తూ, భూసేకరణ ప్రక్రియ కూడా వేగవంతమైందని జోడించారు.

బైట్ ... అశ్విని వైష్ణవ్

NSD

**TELANGANA MAOISTS-SURRENDER**

ఛత్తీస్‌గఢ్ రాష్ట్రానికి చెందిన సుమారు 47 మంది మావోయిస్టులు ఈరోజు హైదరాబాద్‌లో తెలంగాణ పోలీసుల సమక్షంలో లొంగిపోయారు. ఛత్తీస్‌గఢ్‌లోని సౌత్ బస్తర్ డివిజన్‌కు చెందిన ఈ మావోయిస్టులు డీజీపీ శివధర్ రెడ్డి ముందు లొంగిపోయారు. ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడుతూ, లొంగిపోయిన మావోయిస్టులు తమ వద్ద ఉన్న 32 ఆయుధాలను పోలీసులకు అప్పగించారని తెలిపారు. లొంగిపోయిన వారికి కేంద్ర ప్రభుత్వ ప్రోత్సాహకాలతో పాటు 1.20 కోట్ల రూపాయల పునరావాస ప్యాకేజీని ఉచిత ఆరోగ్య కార్డులను అందజేస్తామని ఆయన ప్రకటించారు. అడవులను విడిచిపెట్టి సమాజ ప్రధాన స్రవంతిలో చేరాలని కోరుకునే వారికి ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని డీజీపీ ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.

NSD

**IMD - HEATWAVE GUIDELINES**:

దేశంలోని పలు ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు పెరుగుతూ, సాధారణం కంటే ఎక్కువ నమోదవుతున్న నేపథ్యంలో భారత వాతావరణ శాఖ వడగాల్పుల మార్గదర్శకాలను హెచ్చరికలను జారీ చేసింది. ప్రస్తుతం వాయువ్య, మధ్య ద్వీపకల్ప భారతదేశంలో గరిష్ట ఉష్ణోగ్రతలు 40 డిగ్రీల సెల్సియస్ నుండి 44 డిగ్రీల సెల్సియస్ మధ్య నమోదవుతున్నాయి. పలు ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 5 డిగ్రీల సెల్సియస్ లేదా అంతకంటే ఎక్కువగా ఉన్నాయని, ఇది దేశంలోని వివిధ ప్రాంతాలలో వేడి ఒత్తిడి పెరిగే పరిస్థితిని సూచిస్తోందని పేర్కొంది. వడగాల్పుల వల్ల ఆరోగ్యంపై ప్రభావం పడి డీహైడ్రేషన్, కండరాల తిమ్మిర్లు, తీవ్ర అలసట వడదెబ్బ తగిలే అవకాశం ఉందని హెచ్చరించింది. వడదెబ్బ వేడి సంబంధిత అనారోగ్యాలను తగ్గించడానికి ముందస్తు అవగాహన నివారణ చర్యలు తీసుకోవడం అత్యంత కీలకమని ఐఎండి నొక్కి చెప్పింది. తగినంత నీరు త్రాగడం,

గరిష్ట ఉష్ణోగ్రతలు ఉన్న సమయంలో నేరుగా సూర్యరశ్మి పడకుండా జాగ్రత్త వహించడం, తేలికపాటి దుస్తులు ధరించడం పిల్లలు, వృద్ధులు, ఆరుబయట పనిచేసే వారి పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించింది.

NSD

**WORLD MALARIA DAY**:

ఈరోజు ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని జరుపుకుంటున్నారు. మలేరియా నివారణ, నియంత్రణ చికిత్సపై ప్రపంచవ్యాప్త అవగాహన పెంచడానికి ప్రతి సంవత్సరం ఈ దినోత్సవాన్ని నిర్వహిస్తారు. 2007 ప్రపంచ ఆరోగ్య అసెంబ్లీలో ప్రపంచ ఆరోగ్య సంస్థ WHO సభ్య దేశాలు ఈ దినోత్సవాన్ని ఏర్పాటు చేశాయి. 2026 ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని **"మలేరియా అంతానికి కృషి: ఇప్పుడు మనం చేయగలం. ఇప్పుడు మనం చేయాలి"** అనే ఇతివృత్తంతో జరుపుకుంటున్నారు. ఈ సందర్భంగా కేంద్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి జగత్ ప్రకాష్ నడ్డా, మలేరియాపై అవగాహన కల్పించడానికి ప్రాణాంతకమైన ఈ వ్యాధితో పోరాడే ప్రయత్నాలను బలోపేతం చేయడానికి పౌరులందరూ ఏకం కావాలని పిలుపునిచ్చారు.

NSD

**REV. EVE. IPL**

ఐపీఎల్ క్రికెట్‌లో, కె.ఎల్. రాహుల్ అజేయంగా సాధించిన 152 పరుగుల అద్భుత ఇన్నింగ్స్ సాయంతో ఢిల్లీ క్యాపిటల్స్ జట్టు, న్యూఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియంలో పంజాబ్ కింగ్స్‌పై రెండు వికెట్ల నష్టానికి 264 పరుగులు చేసింది. అనంతరం లక్ష్య ఛేదనలో పంజాబ్ కింగ్స్ జట్టు, చివరిగా అందిన సమాచారం ప్రకారం 13.4 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 192 పరుగులు చేసింది. ఈ మ్యాచ్‌లో రాహుల్ 67 బంతుల్లో 152 పరుగులు చేయగా, నితీష్ రాణా 44 బంతుల్లో 91 పరుగులు సాధించి తమ వంతు సహకారం అందించారు. ఐపీఎల్ చరిత్రలో అత్యధికంగా పరుగులు చేసిన భారతీయ బ్యాట్స్ మెన్ గా రాహుల్ ఘనత సాధించారు. ఇంకొద్ది సేపట్లో జైపూర్‌లోని సవాయ్ మాన్‌సింగ్ స్టేడియంలో రాజస్థాన్ రాయల్స్ జట్టు సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో తలపడనుంది. ఈ మ్యాచ్ రాత్రి 7:30 గంటలకు ప్రారంభమవుతుంది.

NSD

**PARAS EP-I 25.04.2026**

**NEW PM - NITI AAYOG**

The Government has reconstituted the NITI Aayog. Economist Ashok Kumar Lahiri has been appointed as the Vice Chairperson of the Aayog. He will replace the current Vice Chairman, Suman K Bery. Along with Mr Lahiri, the government has appointed Rajiv Gauba, Prof K. V. Raju, Prof Gobardhan Das, Dr M. Srinivas, and Prof Abhay Karandikar as full-time Members of Niti Aayog. In a social media post, Prime Minister Narendra Modi today said that NITI Aayog has emerged as a vital pillar in India's policy-making architecture, fostering cooperative federalism, furthering reforms and boosting Ease of Living. In a social media post, the Prime Minister highlighted that NITI Aayog serves as a dynamic platform for innovation and long-term strategic thinking across sectors. The newly appointed Vice Chairman of NITI Aayog Ashok Kumar Lahiri today met the Prime

Minister in New Delhi. During the meeting, Mr Modi conveyed his best wishes to Mr Lahiri on his appointment. The Prime Minister said that Mr Lahri's rich experience in economics and public policy will greatly strengthen India's reform journey and the journey towards becoming a Viksit Bharat. Mr Modi expressed confidence that Mr Lahri's efforts will energise policymaking in the nation. The Prime Minister also extended his wishes to the newly appointed full time members of NITI Aayog.

**<><>ANAND/SAMARTH/1625 HRS**

**PARAS:NAVNEET EP-I 25.04.2026**

**EVE. WB CAMPAIGNING**

Campaigning for the second phase of West Bengal Assembly elections has reached feverish pitch, with leaders from all major parties crisscrossing the State to woo the voters. With roadshows, rallies, and fiery speeches, the battle for Bengal intensifies as voters prepare to cast their votes on Wednesday. Addressing a rally in Jamalpur, East Burdwan, Senior BJP leader Amit Shah, promised that if his party comes to power, the Uniform Civil Code and the Seventh Pay Commission would be implemented. He also assured free bus travel for women and reiterated his party's support for the Matua community. Speaking at a public meeting in Hooghly, senior Party leader Rajnath Singh, pledged 3,000 rupee assistance for women and filling of vacant government posts. He criticized the Trinamool Congress slogan "Maa, Maati, Manush," saying none of them are safe under the present government. Senior BJP leaders J.P. Nadda, Nitin Navin, and Uttar Pradesh Chief Minister Yogi Adityanath held rallies across Burdwan and North 24 Parganas. Yogi Adityanath reminded voters of Bengal's role in India's freedom struggle and expressed confidence that the State would soon be free from what he called the syndicate of opposition parties. Senior Trinamool Congress leaders Mamata Banerjee and Abhishek Banerjee highlighted the Party's legal battle that restored 32 lakhs names to the voters' list and assured the people that there is no need to worry about exclusions. They also accused the Central Government of withholding development funds. Campaigning in Srirampur, Senior Congress leader Rahul Gandhi said, while his party is committed to the Constitution and Unity, the BJP is pursuing the politics of hatred and division.

<><><>**SANDIPON DASGUPTA/KOLKATA/MAIL/1750**

**TAPAN : PAWAN DP-I 25.04.2026**

**VAISHNAW - BULLET TRAIN PLANT**

Union Railway minister Ashwini Vaishnaw inaugurated Atma nirbhar high speed bullet train manufacturing plant Aditya in Bengaluru BEML today. Speaking to Akashvani and Doordarshan, he informed that the first prototype will come out next year and production in the later part of 2027.

**(S/B- ASHWINI VAISHNAW IN GNR MAIL)**

The minister announced that in the next few months Bengaluru Mangaluru Madgoan Vande Bharat will commence its service. A superfast and a Vande Bharat sleeper train will also be operational soon between Bengaluru and Mumbai. He expressed happiness over the progress of the Suburban train project in Bengaluru and added that land acquisition too has gained speed.

**<><><>SUDHINDRA/BENGALURU/MAIL/1351 HRS**

**PARAS EP-I 25.04.2026**

**PM - MANN KI BAAT**

Prime Minister Narendra Modi will share his thoughts with the people of the country and abroad in the Mann Ki Baat programme on Akashvani at 11 AM tomorrow. It will be the 133rd episode of the monthly radio programme. The programme will be broadcast across the entire Akashvani and Doordarshan network, the AIR News website, and the Newsonair mobile app. It will also be live-streamed on the YouTube channels of AIR News, DD News, the PMO, and the Ministry of Information and Broadcasting. Akashvani will broadcast the programme in regional languages immediately after the Hindi broadcast.

**<><>SUPARNA/RISHU/1656**

**PARAS:NAVNEET EP-I 25.04.2026**

**TELANGANA MAOISTS-SURRENDER**

In the presence of Telangana Police, around 47 Maoists including some women from Chhattisgarh state surrendered today in Hyderabad. These Maoists belonging to the South Bastar Division of Chhattisgarh surrendered before DGP Shivdhar Reddy. Speaking on the occasion, DGP Reddy said, the surrendered Maoists handed over 32 weapons in their possession to the police. He announced that those who surrendered will be provided with a rehabilitation package of 1.20 crore rupees, along with Central Government incentives and free health cards. The DGP assured that the government will extend all support to those who wish to leave the forests and join the mainstream of society. This large-scale surrender by Maoists has gained significance in the backdrop of the recent encounter in Jharkhand and the expiry of the deadline set by the Centre. The DGP clarified that all those who surrendered are from Chhattisgarh and that there are no individuals from Telangana among them. Later, the DGP appreciated the dedication and coordinated efforts of the Special Intelligence Branch police. He stated that so far in the year 2026, a total of 260 underground Maoists have surrendered in Telangana. The DGP further said that only four Maoist cadres from Telangana are still underground and operating outside Telangana.

<><><>**MAHESH SRINIVASA/HYDERABAD/MAIL/1745**

**PARAS EP-I 25.04.2026**

**IMD - HEATWAVE GUIDELINES**

The India Meteorological Department has issued heatwave guidance and advisories as several parts of the country continue to experience rising temperatures and above-normal conditions. The maximum temperatures across northwest, central, and peninsular India are currently hovering between 40 degrees Celsius and 44 degree celsius. It added that in several regions, temperatures have been observed to be markedly above normal by 5 degree Celsius or more, indicating a developing heat stress scenario across parts of the country. It also said that the health impacts of heat waves typically involve dehydration, heat cramps, heat exhaustion and/or heat stroke. The IMD has emphasised that early awareness and preventive action are critical in reducing heat-related illnesses such as heat exhaustion and heat stroke. It includes staying hydrated, avoiding direct sun exposure during peak hours, wearing light clothing, and taking special care of vulnerable

groups such as children, the elderly, and outdoor workers. The department has further projected that there will be no significant change in maximum temperatures over northwest India till 27th of this month. The IMD extended outlook indicates that heatwave conditions are likely to persist across multiple regions over the next 7 days, particularly in parts of Punjab, Haryana, Delhi, Rajasthan, Uttar Pradesh, Madhya Pradesh, Chhattisgarh and Vidarbha.

**<><>NITIKA/AMAN/1619 HRS**

**PARAS EP-II 25.04.2026**

**REV. EVE. IPL**

In IPL Cricket, riding on KL Rahul's impressive unbeaten 152 runs, Delhi Capitals posted 264 for two against Punjab Kings at the Arun Jaitley Stadium in New Delhi. In reply, Punjab Kings were __________ for __________ in __________ overs, when reports last came in. Rahul scored unbeaten 152 off 67 balls, while Nitish Rana contributed 91 off 44 balls. The duo stitched a 220-run partnership off 95 balls for the second wicket. The 152-run knock by Rahul is the highest score by an Indian batter in IPL history.

In the evening fixture, Rajasthan Royals will take on Sunrisers Hyderabad at the Sawai Mansingh Stadium in Jaipur. The match will begin at 7:30 PM.

Yesterday, defending champions Royal Challengers Bengaluru defeated Gujarat Titans by five wickets at the M Chinnaswamy Stadium.

**<><><>RR/1800 Hrs**